జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం, మార్చి 26 2024 పేజీలు : 5

## జగిత్యాల ఎస్పీ కార్యాలయంలో అంబరాన్నంటిన హోలీ సంబర వేడుకలు

హోలీ వేడుకలో పాల్గొన్న జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



2లో..

# ఆనందాల కేళీ.. రంగుల హోలీ

అంబరాన్నంటిన హోలీ సంబరాలు
రంగులతో యువతీ, యువకుల కేరింతలు
వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు
ఒకరికొకరు హోలీ పండుగ శుభాకాంక్షలు



వేములవాడ, మార్చి 25, (ప్రజాజ్యోతి): వేములవాడ వ్యాప్తంగా సోమవారం హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయం నుంచే చిన్న పెద్దా తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూళీ సంబరాల్లో మునిగిపోయారు. యువకులు బైక్ లపై తిరుగుతూ రంగులు చల్లుకున్నారు. హెూలీ వేడుకలను అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సహాల మధ్య జరుపుకున్నారు. నిత్యం క్షణం తీరిక లేకుండా ప్రభుత్వ కార్యక్రమాల్లో గడిపే అధికారులు హెూలీవేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు మొదలుకొని గ్రామ అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కుల సంఘాల నాయకులు ఉత్సాహబరితమైన వాతావరణంలో మిగతా 2లో..





## పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో హోలీ సంబరాలు



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 25: హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం రామగుండం కమిషనరేట్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రామగుండం సిపి పాల్గొని పోలీస్ అధికారులకు సిబ్బంది మిగతా 2లో..



## తరలుతున్న మొరం ఆపడం ఎవరి తరం

### నిద్రావస్థలో రెవెన్యూ శాఖ

మంథని, మార్చి 25 (ప్రజా జ్యోతి): మంథని మండలంలోని గాజులపల్లి, మైదుపల్లి శివారులో నుంచి రాత్రింబవళ్లు వందలాది ట్రాక్టర్ల మొరం నిరంతరంగా తరలిపోతున్నది. అక్రమంగా మొరం తరలిస్తున్నా పట్టించుకునే నాధులే కరువయ్యారు.పట్టా భూమి యజమానులు మొరం తరలించడానికి అనుమతులు తీసుకుంటున్నారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా తయారయింది. మొరం పట్టా భూముల నుంచి తరలించిన పక్షంలో తహసిల్దార్ అనుమతి తీసుకోవలసి ఉంటుంది. రేయింబవళ్లు నిరంతరంగా తరులుతున్న వందలాది ట్రాక్టర్ల మొరం తహసిల్దార్ కార్యాలయం అనుమతితోనే తరలిస్తున్నారా? పట్టా భూముల నుంచే తరలిస్తున్నారా? లేక ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూముల నుంచి తరలిస్తున్నారా సందేహస్పదంగా తయారైంది. ఇదే అదనుగా అక్రమ మట్టి, మొరం తరలించే మట్టి మాఫియా గ్యాంగ్ చెలరేగి పోయి నిర్భయంగా తమ దందాను కొనసాగిస్తున్నారు.మంథనిలో మొరానికి మహా డిమాండ్ మంథని పట్టణం మునిసిపాలిటీగా మారిన క్రమంలో శివారు ప్రాంతాలు విస్తరిస్తున్నాయి. శివారు ప్రాంతాల్లో భవన నిర్మాణాలు విరివిగా జరుగుతున్నాయి. వాటికి కావలసిన బేస్మెంట్ లో నింపే బరంత్ మిగతా 2లో..

## జగిత్యాల ఎస్పీ కార్యాలయంలో అంబరాన్నంటిన హోలీ సంబర వేడుకలు

జగిత్యాల క్రైమ్ మార్చి 25 (ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జరుపుకున్న హోలీ సంబరాల వేడుకలు అంబరాన్నంటాయి. సోమవారం ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పాల్గొని జిల్లా ప్రజలకు అధికారులకు సిబ్బందికి హోలీపండుగశుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోలీ వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ హోలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషాన్ని నింపి, రంగులమయం చేయాలనిఎస్పీఆకాంక్షించారు. హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని వేడుకల్లో పాల్గొనేవారు మద్యం సేవించకుండా దానికి దూరంగా ఉండాలని,హోలీ వేడుకల తర్వాత స్నానాలకు చెరువులు కాలువల దగ్గర జాగ్రత్తవహించాలని సూచించారు.ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావ ర ణ ంలోప ండుగ నునిర్వహించుకోవాల ని సూచించారు. ఈవేడుకల్లో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్, భీమ్ రావు , ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, డీఎస్పీలు రఘు చందర్,ఉమామహేశ్వరరావు, రవీంద్ర కుమార్, ఎసిబి ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సి.ఐ లు ఎస్సైలు పోలీస్ సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందాల కేళీ..రంగుల హోలీ



మొదటిపేజీ తరువాయి..
హోలీ పండుగను జరుపుకున్నారు. అధికారులకు ఉద్యోగులు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. పలు రాజకీయ నాయకులకు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపి, స్వీట్లను పంపిణీ చేశారు. యువతీ, యువకులు మాత్రం హెూలీ పండుగలో ప్రకృతి సిద్ధమైన రంగులతోనే పండుగను జరుపుకున్నారు. ఉదయం నుంచే ఒకరినొకరు రంగులు చల్లుకుంటు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువతులు తమతోటి వారికి రంగులు చల్లుకుంటూ హెూలీని జరుపుకున్నారు. చిన్న పిల్లలు తోటిపిల్లలపై రంగునీళ్లను చల్లుకున్నారు. ఉదయం నుంచే స్నేహితులు, బంధువుల ఇళ్ల వద్ద రంగులు పోసుకోవడంతో వీధులన్ని ఇంద్రధనస్సును తల పించాయి. యేడాదిలో వచ్చే రంగుల పండగ హెూలీ కావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు రంగులలో యువకులు పెద్దలు సంబరాల్లో మునిగిపోయారు. రంగులతో పాటు కోడి గుడ్డు, టమాటాలతో కొట్టుకుంటు ఉత్సాహంగా జరుపుకున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా స్త్రీలు, పురుషులు ఈ వేడుకల్లో పాల్గొని తమ ప్రత్యేకతను చాటుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హోలీ పండుగ సంబరాలు సాగాయి.

## ఖని లో ఘనంగా హోలీ వేడుకలు



గోదావరిఖని, మార్చి 25 (ప్రజా జ్యోతి) : రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో హోలీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.సోమవారం ఈ ప్రాంతంలోని వివిధ కూడళ్లలో,వీది వీధిలో ముంగిల్లు రంగుల మాయమయ్యాయి. ఒకరినొకరు రంగులు పూసుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అన్ని వర్గాల ప్రజలు హోలీ జరుపుకున్నారు.

# తరలుతున్న మొరం.. ఆపడం ఎవరి తరం





మొదటిపేజీ తరువాయి...
కోసం మొరాన్ని ఎక్కువగా వాడుతున్నారు. దీంతో మంథని ప్రాంతంలో మొరానికి విపరీతంగా డిమాండ్ పెరిగింది. ఒక్కో ట్రాక్టర్ మొరం ట్రిప్పుకు వెయ్యి రూపాయలు వసూలు చేస్తున్నారు. జెసిబి యంత్రాలతో నిర్భయంగా మొరం నేలలను తవ్వేసి అవసరార్థులకు చేరవేసి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రధానంగా మంథని మండల పరిధిలోని గాజులపల్లి లక్ష్మీపూర్, గుమ్మునూరు, మైదుపల్లి,అక్కేపల్లి కి చెందిన ట్రాక్టర్ యజమానులు ఈ దందాను ఏళ్ల తరబడి కొనసాగిస్తున్నారు. అక్రమ మట్టి దందా,మొరం దందా సాగుతున్నా తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది పట్టుకున్న దాఖలాలు లేవు. మట్టి మాఫియా గ్యాంగ్ నిర్భయంగా, స్వేచ్ఛగా నామమాత్రంగా ఒక సర్వే నెంబర్ లో అనుమతి తీసుకొని ఇతర సర్వే నెంబర్లలో మొరం తవ్వకాలు జరుపుతున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లు మితిమీరిన వేగంతో వెళ్లడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. బిట్టుపల్లి శివారులో పట్టా భూమి కలిగిన ఓ రాజకీయ నాయకుడు ఏకంగా మట్టిని,మొరాన్ని అమ్ముకుని ఆ ప్రాంతాన్ని మైనింగ్ గా మార్చాడు. సదరు భూమి యజమాని తవ్వినచోట ఓపెన్ కాస్ట్ ల మారిపోయింది.వానాకాలం వస్తే పశువులు, మేకలు, గొర్రెలు,చివరికి మనుషులు ఏమరుపాటుగా అటు వైపు వెళ్ళితే అందులో పడిపోయి ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇలాంటి వాటిని సంబంధిత అధికారులు ఎందుకు కట్టడి చేయడం లేదో, చూసి చూడనట్లు వ్యవహరించి ఎందుకు చోద్యం చూస్తున్నారో అంతు పట్టడం లేదని పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ మొరం దందా రెవెన్యూ అధికారులకు తెలిసి చేస్తున్నారా? లేక తెలియక చేస్తున్నారా? తెలియకుండా చేస్తే మంథని పట్టణం నడిబొడ్డున రాకపోకలు సాగిస్తున్న మొరం ట్రాక్టర్లు రెవెన్యూ సిబ్బందికి కనిపించడం లేదా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పత్రికల్లో కథనాలు వస్తే గాని స్పందించలేని పరిస్థితిలో రెవెన్యూ అధికారులు ఉన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు అక్రమ మట్టి, మొరం,ఇసుక మాఫియా పై దృష్టి సారించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో హోలీ సంబరాలు





మొదటిపేజీ తరువాయి..
ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం సిపి మాట్లాడుతూ హోలీ వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ హోలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషాన్ని నింపి, రంగులమయం చేయాలని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్., పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ , గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ , జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు , మంచిర్యాల ఏసిపి ఆర్. ప్రకాష్ , ఏ ఆర్ ఎస్ సి పి సురేంద్ర, కమిషనరేట్ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఆర్ఐలు, రామగుండం కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హోలీ వేడుకలు





కరీంనగర్, మార్చి 25, (ప్రజా జ్యోతి): కరీంనగర్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం హోలీ పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ లు పాల్గొని, రంగులు చల్లుకున్నారు. ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంతంగా హోలీ పండుగను జరుపుకోవాలని సూచించారు.





## హోలీకి ఉచిత రంగుల పంపిణీ

మంథని,మార్చి 25 (ప్రజా జ్యోతి) : మంథని గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు వృక్షమిత్ర పురస్కార గ్రహీత ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ తాటి సమ్మయ్య గౌడ్ హోలీ పండుగ సందర్భంగా గంగాపురి గ్రామంలో పిల్లలకు ఉచితంగా రంగులు పంపిణీ చేశారు.మహిళలతో పిల్లలతో కలర్స్ చల్లుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా పండుగ వాతావరణంతో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వీరందరికీ తేనేటి విందు ఇచ్చారు. రాబోవు కాలంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా పరుస్తానని డాక్టర్ సమ్మయ్య గౌడ్ తెలిపారు.

## హోలీ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, మార్చి 25, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో సోమవారం జరిగిన హోలీ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగలు మన సాంస్కృతిని చాటి చెప్తాయన్నారు. మనం జరుపుకునే పండుగలు చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసుల వారు ఎంతో సంతోషంగా హోలీ జరుపుకోవడం ఆనాదిగా వస్తుందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పండగను జరుపుకోవాలని సూచించారు.





## అపర శబరిమలై అయ్యప్ప స్వామిమహా కుంభాభిషేకానికి ఎంపీ బండి సంజయ్ విరాళం

**మహా అన్నదానం కోసం 50,116 విరాళం**

జమ్మికుంట, మార్చి25( ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవస్థానం 25వ వార్షికోత్సవం సందర్భంగా గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న అపర శబరిమలై అయ్యప్ప స్వామి మహా కుంభాభిషేకానికి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ మహానదానం నిమిత్తం 50,116/- రూపాయలను జమ్మికుంట బిజెపి నాయకులచే ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిమల్ల జయేందర్ గురుస్వామి అందజేశారు..భవిష్యత్తులో అయ్యప్ప స్వామి దేవస్థాన అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా వారితో తెలిపారు..ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, కంకణాల సురేందర్ రెడ్డి, సంపెల్లి సంపత్ రావు, బచ్చు శివన్న, రావుల శ్రీనివాస్, ఎదరపురం అశోక్, శ్రీనివాస్, యమసాని సమ్మయ్య, కైలాసకోటి గణేష్, అయితే యుగంధర్, భూపతి రాజన్న తదితరులు పాల్గొన్నారు..

## ఉత్తర నక్షత్ర పర్వదినాన ప్రత్యేక పూజలు



రుద్రంగి మార్చ్ 25 ప్రజా జ్యోతి: రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం( ఉత్తరా నక్షత్రం) పురస్కరించుకొని ఆలయంలో పూజలు నిర్వహించారు. స్వామివారిని ఆలయాన్ని మామిడి తోరణాలతో పూలతో సుందరంగా అలంకరించారు. శ్రీ అయ్యప్ప స్వామి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు టెంకాయ లో నెయ్యి వేసి జ్యోతి వెలిగించి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుండి మహిళలు భక్తులు పెద్ద ఎత్తున శ్రేయప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### బార్ అసోసియేషన్ ఎన్నికల్లో

## తంగళ్లపల్లి వెంకటి పోటీ



సిరిసిల్ల, మార్చి 25, (ప్రజాజ్యోతి): ఈ నెల 28వ తేదీన జరగబోయే సిరిసిల్ల బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జనరల్ సెక్రటరీగా పోటీ చేయనున్నట్లు న్యాయవాది తంగళ్లపల్లి వెంకటి పోటీ ప్రకటించారు. తనకు ఓటు వేసి గెలిపించాలని బార్ అసోసియేషన్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

## మల్లన్న స్వామిని దర్శించుకున్న జువ్వాడి నరసింగరావు

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 25 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మండలం రాజేశ్వర్ రావు పెట గ్రామంలో సోమవారం మల్లన్న స్వామి జాతర సందర్భంగా ఆలయంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలుచెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం రమణీయం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**ఓడిబియ్యాన్ని సమర్పించిన మహిళా భక్తులు**
**ఆలయంలో బలిహరణ వేడుకలు, ఘనంగా స్వామివారి పల్లకి సేవ**
**స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు**







మెట్ పల్లి ప్రతినిధి (ఇబ్రహీంపట్న మార్చ్ 25 (ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో ప్రతి సంవత్సరం వార్షికంగా అతి పురాతన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు హోలి కి మూడు రోజుల ముందు నుండి ప్రారంభమైయి. కమనీయం రమనీయంగా జరుగుతాయి.సోమవారం గ్రామస్తులు దాతల సహకారంతో దేవాలయ కమిటీశ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి కళ్యాణం ఏర్పాట్లు చేయగా ఖానాపూర్ వాస్తవ్యులు యజ్ఞ అర్చకులు చక్రపాణి నరసింహమూర్తి చార్యుల కరకములచే స్వామి వారి కళ్యణం ఘనంగా జరిగింది. మూడు రోజులు గా స్వామి వారి అలయంలో లోక కళ్యణం కోసం జరుగుతున్న యజ్ఞం పూర్ణాహుతి చేశారు. అనంతరం ఆలయంలో ఆలయ బలిహరణ కార్యక్రమంనిర్వహించారు.ఇందులోభాగంగా స్వామి వారిని ప్రత్యేక పల్లకి లో భాజా భజ భజంత్రీలతో ఎదుర్కొంటూ ప్రత్యేక కల్యాణ మండపంలో కోలువుదిర్చి శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మలకుచూడముచ్చటగా కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం అనంతరం మహిళలు ఓడిబియ్యం సమర్పించారు. భక్తులు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. దేవలాయ కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం వేంకటేశ్వర స్వామి వారిని నిర్మల్ జిల్లా కోర్టు పిపి గుడ్ల రామకృష్ణ, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సంగరావులు దర్శించుకుని ప్రత్యేకపూజలునిర్వహించారు.ఈకార్యక్రమంలో యమాపూర్ సహకారసంఘ చైర్మన్అంకతిరాజన్న ,ఎంపిటిసి దేశెట్టి మమత,మాజీ సర్పంచ్ సున్నంనవ్యశ్రీ,మాజి ఎంపిటిసి పెంట లక్ష్మీ, ఆధ్యాత్మిక వేత్త ఓడ్యాటీ శ్రీహరి,ఆ లయ అర్చకులు మంత్ర రాజం శ్రీనివాస్ చార్యులు,మంత్రరాజం జానకిరామకృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణా చార్యులు, సాముజి నవిన్ చార్యులు ,మంత్రరాజం శ్రీహరి చార్యులు,నాయకులు సున్నంసత్యం,పెంటలిం బద్రి,రాధరపు దేవదాస్,అరె రమేష్,మాలెపుశ్రీనివాస్ ,పద్మశాలి సంఘ మండల అధ్యక్షుడు చాట్ల గణేష్,అలయకమిటీ చైర్మన్ అరె నరేంధర్,కుమ్మరిపెల్లి మల్లేష్,దోనికెనమహేందర్,కనపర్తి సురేష్ ,కట్కం నారాయణ,తులి, శ్రీధర్ ,రాధరపు ప్రవీణ్ ,బస మల్లేష్,గోడిసెల రాజు,గుడ్ల అశోక్, భూక్యా బాపులాల్, శంకర్, జితేందర్ , గంగారాం, చిన్న రాజం, రెడ్డి, లాస్మన్న భక్తులుతదితరులుపాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ సత్తా చాటాలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్.**



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 25 ( ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ నూరు రోజుల పాలనలో రాష్ట్ర ప్రజలకు గణనీయంగా అభివృద్ధి చేసిందని దీంతో పలు పార్టీల నాయకులు ప్రజలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ఎన్ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అనుక్షణం ప్రజాభివృద్ధికి పరితపిస్తున్నారని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు సీనియర్లతో మంత్రులతో అభివృద్ధిపై సమీక్షిస్తూ ప్రజలకు ఎలా అభివృద్ధి జరగాలో అనుక్షణం అభివృద్ధిపై ఆయా శాఖలకు చెందిన అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడానికి ముఖ్య మంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. వచ్చే పార్ల మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ యొక్క సత్తాను చాటాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు, నాయకులు, వీర సైనికుల్లాగా పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తు న్న 6 గ్యారంటీల్లో పలు గ్యారంటీలను ప్రజలకు అందించిందని పేర్కొన్నారు. మరిన్ని గ్యారెంటీలను అతి త్వరలో ముఖ్యమంత్రి తీర్చబోతున్నారని ఆయన జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న పార్లమెంట్ అభ్యర్థుల పట్ల కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ అభిమానులు రాజీలేకుండా పోరాటం చేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పలువురిని కోరారు.

# వైభవంగా లక్ష్మీనరసింహస్వామి జాతర



కథలాపూర్, మార్చి 25(ప్రజాజ్యోతి): మండలంలోని గంభీర్పూర్ గ్రామంలో శ్రీలక్ష్మి నరసింహస్వామి జాతర వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణం వేదపండితుల ఆధ్వర్యంలో జరిపారు. కల్యాణ ఘట్టంలోని అన్ని క్రతువులను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గోవింద, నమో నారాసింహ నామస్మరణలతో కళ్యాణ మండపం ప్రాంగణమంతా మారుమోగిపోయింది. నరసింహుని పరిమయోత్సవాన్ని తిలకించి భక్తులు పలకరించారు. అనంతరం భక్తులకు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతి, గ్రామ మాజీ సర్పంచి సింధూజ శేఖర్, సొసైటీ చైర్మెన్ దాసరి గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హుజరాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం ప్రమాణ స్వీకారం



హుజురాబాద్ / ప్రజా జ్యోతి : హుజురాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా సుద్దాల హరిశంకర్, ప్రధాన కార్యదర్శిగా నూక శ్రీనివాస్యు, యువజన సంఘం అధ్యక్షులుగా కొడితే నాగరాజు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం జిల్లా అధ్యక్షులు చందా రాజు ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కన్న, కార్యదర్శి శ్రీనివాస్ లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ గారు జిల్లా యువజన సంఘం అధ్యక్షులు సతీశ్ చింతకింది శ్రీనివాస్ గరేపల్లి శ్రీనివాస్ గారు పుల్లూరి శ్రీకాంత్ బల్లు పున్నం గ్యాస్ చక్రధర్ శివనాధుని వేణుగోపాల్ తాటిపల్లి రాజన్న గ్యాస్ ఉపేందర్ పలువురు వైశ్య ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ పండుగ సంబరాలు

**అంబరాన్నంటిన పండుగ సంబర వేడుక**



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 25 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో సోమవారం హోలీ పండుగ సందర్భంగా మత సామరస్యానికి ప్రతికగా పలువురు ఉద్యోగులు పాత్రికేయులు హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో హోలీ పండుగను జరుపుకుంటూ ఒకరికొకరు హోలీ పండుగ శుభాకాంక్షలుతెలుపుకున్నారు ఆనందాలతో పట్టణవాసులు పలు రంగులతో రంగులు చల్లుకున్నారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ సంతోషంగా గడిపారు. ప్రజలందరూ సహజ సిద్ధమైన రంగులతో హోలీ పండుగజరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, విలేకరులు ఉద్యోగుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా హోలీ సంబురాలు

కథలాపూర్, మార్చి 25(ప్రజాజ్యోతి): మండల ప్రజలు హోలీ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. గ్రామాల్లో చిన్నా, పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుతూ 'హ్యాపీ హోలీ' అంటూ శుభాకాంక్షలు చెప్పుకుంటూ ఆనందంగా గడిపారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతోనే తాము అధికారంలో ఉన్నామని, వారి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. హోలీ పండుగ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు



పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి 25: హోలీ పర్వదినం సందర్భంగా సోమవారం ఎలిగేడు మండలం, శివపల్లి గ్రామంలోని తన నివాసంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నియోజకవర్గ నాయకులతో, కార్యకర్తలతో, అభిమానులతో కలిసి హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

### పలు ఆలయాలను సందర్శించుకుని

## మొక్కులు చెల్లించుకున్న జువ్వాడి



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 25 ( ప్రజా జ్యోతి) :ఇబ్రహీం పట్నం మండలంలోని తిమ్మాపూర్, వేముల కుర్తి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు సోమవారం మల్లన్న స్వామి జాతర, వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జాతర సందర్భంగా ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు

ఇల్లంతకుంట మార్చి 25 (ప్రజా జ్యోతి) మండల వ్యాప్తంగా హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మధ్య సోమ వారం ప్రజలు హోలీ పండుగను జరుపుకొన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఏ వీధిలో చూసినా హోలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యవతీయువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. పలు చోట్ల చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ.. రంగులు పూసుకుంటూ సందడి చేశారు.









# జమ్మికుంట అయ్యప్ప దేవాలయంలో వైభవంగా కుంభాభిషేకం

**హాజరైన జగద్గురు పుష్పగిరి పీఠాధిపతులు, విద్యాశంకర భారతి స్వామి**

జమ్మికుంట, మార్చి 25 (ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో గత మూడు రోజులుగా మహా కుంభాభిషేకంలో భాగంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా అందులో భాగంగా జగద్గురు పుష్పగిరి పీఠాధిపతులు, విద్యాశంకర భారతి స్వామి చేతుల మీదుగా సోమవారం జమ్మికుంట అయ్యప్ప దేవాలయంలో కుంబాభిషేకం మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.. కుంభాభిషేకం చివరి రోజున స్వామివారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. శని, ఆది వారాల్లో జరిగిన హోమాలకు స్వామి పూర్ణాహుతి గావించారు...అనంతరం ఆలయ శిఖరం పై వేదమంత్రాల మధ్య కుంబాభిషేక కార్యక్రమం నిర్వహించారు.. ఈ వేడుకకు హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హాజరై అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, సింగిల్ విండో అధ్యక్షులు పొన్నగంటి సంపత్, ఆలయ అధ్యక్షులు సిరిమల్లె జయేందర్, ఆలయ కమిటీ సభ్యులు ప్రతాప్ రెడ్డి, జగదీశ్వర్, అనుమాస రాజేందర్, వీర రాజు, మామిడాల మనోహర్, శ్రీధర్, శివ, వేలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యి స్వామి వారిని దర్శించుకున్నారు..

# సెప్టిక్ వెర్థాలను రోడ్డుపై వేస్తే జరిమానా తప్పదు

**మున్సిపల్ కమిషనర్ తిరుపతి**

కోరుట్ల మార్చ్ 25 ప్రజా జ్యోతి: సెప్టిక్ ట్యాంక్ వర్దలను రోడ్డుపై వేస్తే జరిమాన తప్పదని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తిరుపతి అన్నారు. సోమవారం కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసే వాహనాలు కలిగిన వారికి మీటింగ్ లు నిర్వహించి సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను తప్పనిసరి గా ఎఫ్ ఎస్ టి పి నందు వేయాలని తెలపడం జరిగింది. నిబంధనలను ఉల్లంఘించి నాగయ్య సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ వారు సెట్టింగ్ ట్యాంకు వ్యర్థాలను కోరుట్ల శివారులోని కల్లూరు రోడ్ లో వేయడం జరిగింది. విషయం తెలుసు



కున్న మున్సిపల్ అధికారులు అక్కడకు వెళ్లి వారికి 5000 జరిమానా విధించి నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది. దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసే వాహనాలు కలిగిన వారు తప్పనిసరిగా మున్సిపల్ లైసెన్స్ తీసుకోవాలని మరియు వారు సేకరించిన సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను యేసుకోనీ గుట్ట నందు గల ఎఫ్ ఎస్ టి పి నందు మాత్రమే వేయలని సూచించారు.బహిరంగ ప్రదేశాలలో వేసినట్లయితే భారీ జరిమానాలు విధించడం తో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గాజనంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, J.రమేష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం



వేములవాడ, మార్చి 25, (ప్రజాజ్యోతి): శ్రీ అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా సోమవారం వేములవాడ లోని అయ్యప్ప భక్తులు ఉదయం అయ్యప్ప ఆలయంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం రాజన్న ఆలయం ముందు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి సేవకులు మాట్లాడుతూ ప్రతినెల స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా శ్రీ అయ్యప్ప అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్నదాన కార్యక్రమానికి దాతలు వస్తురూపమైన నగదు రూపేనా సహకరించడంతో ప్రతినెల అన్నదానం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నూగురి మహేష్,రాచర్ల శ్రీనివాస్, కూరగాయల శ్రీశైలం, పిల్లి శ్రీనివాస్, కచ్చకాయల బాలరాజు,గొడిసేల రాజు,మిట్ట సంతోష్, దూలం సంపత్, రాకేష్, మునిష్, అర్జున్,మిథున్, శ్రీనివాస్, నూగురి రాజేష్,అల్లం సాయి,రాజు,తిరుపతి పాల్గొన్నారు.

## కొండగట్టు ఇంచార్జ్ ఈవో చంద్రశేఖర్



మల్యాల, మార్చి 25 (ప్రజా జ్యోతి) : మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు దేవస్థానం ఇంచార్జ్ కార్యనిర్వహణాధికారిగా చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ ఈవో ఇంచార్జ్ గా చంద్రశేఖర్ సోమవారం రోజున బాధ్యతలు చేపట్టారు. కొండగట్టు ఆలయ ఈవో వెంకటేశ్వర్లను అవినీతి ఆరోపణలు విషయంలో సస్పెండ్ చేస్తూ 23 వ తేదీ ఉత్తర్వులు వెలువడగా ఎండోమెంట్ కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ ను కొండగట్టు ఆలయ ఈవో ఇంచార్జ్ గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

## పోపా ఆధ్వర్యంలో హోలీ వేడుకలు



కోరుట్ల టౌన్, మార్చ్ 25 ( ప్రజాజ్యోతి )కోరుట్ల పట్టణ పద్మశాలి సంఘ భవనంలో పట్టణ పోపా ఆధ్వర్యంలో హోలీ వేడుకలను నిర్వహించారు ఇట్టి హోలీ వేడుకలకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ముఖ్య అతిథిగా రాగ న్యాచురల్ కలర్ లతో హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు ఇట్టి హోలీ వేడుకల్లో జువ్వాడి నర్సింగరావు తో పాటు పోప నాయకులు అందె శివప్రసాద్, నరేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం, ఆడెపు మధు, పద్మశాలి సంక్షేమ సంఘం నేతలు రుద్ర శ్రీనివాస్, జక్కుల ప్రసాద్, ముల్క ప్రసాద్, దండవేని వెంకట్, చిలువేరి విజయ్ ఎంబెరి సత్యనారాయణ, వాసం అజయ్, మార్గం ప్రతాప్ రెడ్డి, పసుల కృష్ణప్రసాద్, తెడ్డు విజయ్ పలువురు పద్మశాలి సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల బస్టాండ్ లో చలివేంద్రం ఏర్పాటు

కోరుట్ల టౌన్, మార్చ్ 25, ( ప్రజాజ్యోతి ) కోరుట్ల బస్ స్టాండ్ లో శ్రీ సాయి న్యూ లైఫ్ హాస్పిటల్ డాక్టర్.రమేష్ డాక్టర్ జ్యోత్స్న ఆధ్వర్యంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చుట కొరకు చలివేంద్రమును ఏర్పాటు చేసినారు. చలివేంద్రం ను ఏర్పాటు చేసినందుకు గాను ప్రయాణికులు న్యూ లైఫ్ హాస్పిటల్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ స్టేషన్ మేనేజర్ ప్రమీల, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్, న్యూ లైఫ్ హాస్పిటల్ బృందం తదితరులు పాల్గొన్నారు.





## హోలీ పండుగ వేడుకల్లో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి

ముస్తాబాద్ మార్చి 25(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామంలోని యువత మరియు గ్రామ ప్రజలు కలిసి హోలీ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. యువకులు సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి ఇంటికి వెళ్లి తమతో పాటు హోలీ వేడుకల్లో పాల్గొనాలని కోరగానే సెస్ డైరెక్టర్ హోలీ పండుగ కార్యక్రమాల్లో పాల్గొని యువతతో ఆనందంగా గడిపారు.హోలీ పండగ అనేది భారతదేశంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరుపుకునేది.హోలీ అంటే రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపేదే కాకుండా అందరి జీవితాల్లో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ రంగుల లాగా అందమైన జీవితం ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకునేది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య



కోనరావుపేట మార్చి 25 (ప్రజా జ్యోతి): కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణంలోని రాజీవనగర్ కు చెందిన గూడూరి సాగర్ (28)అనే యువకుడు సిరిసిల్ల పట్టణానికి చెందిన అనూష అనే అమ్మాయిని ఐదు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు.ఈ మధ్య కాలంలో భార్య భర్త ల మధ్యలో కుటుంబ కలహాలు రావడంతో కొలనూర్ గ్రామంలోని జలగం చలపతి రావు ఇంటి పైకి ఎక్కి ఉరి వేసుకొని సోమవారం ఉదయం మరణించాడు. మృతుడి తండ్రి గూడూరి బాబు పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

**చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు..**



కోనరావుపేట మార్చి 25 (ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, ప్రజలలో మనోధైర్యాన్ని నింపడానికే కొనరావుపేట మండల కేంద్రంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పూర్తి విశ్వాసం నింపాలనే ఉద్దేశంతో గ్రామాలలో కేంద్ర బలగాలతో ర్యాలీ తీశామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు భద్రత కల్పిస్తున్నామని పేర్కొన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఎన్నికల సమయంలో ఏవైనా కేసులు నమోదు అయినట్లయితే వారిని భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగిన ప్రతిసారి బాండ్ ఓవర్ చేయడం జరుగుతుందని, కేసులపాలై జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కోనరావుపేట ఎస్సై డి.ఆంజనేయులు కానిస్టేబుల్ రాజ శేఖర్,విశాల్ రాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు

**రంగుల్లో మునిగి తేలిన ప్రజలు**

**వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు**

జగిత్యాల ప్రతినిధి, మార్చి 25 (ప్రజాజ్యోతి) : హోలీ పండుగ సందర్భంగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో పాటు కోరుట్ల, మెట్ పల్లి ధర్మపురి, పట్టణాల్లో, జిల్లాలోని అన్ని మండలాలు గ్రామాల్లో వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులతో మొదలుకొని అధికారులు, రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగను ఘనంగా జరుపుకున్నారు. కాగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పాల్గొని జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోలీ వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ హోలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషాన్ని నింపి, రంగులమయం చేయాలని ఆకాంక్షించారు. హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని వేడుకల్లో పాల్గొనేవారు మద్యం సేవించకుండా దానికి దూరంగా ఉండాలని,



హోలీ వేడుకల తర్వాత స్నానాలకు, చెరువులు, కాలువల దగ్గర జాగ్రత్త వహించాలని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్, భీమ్ రావు, ఏఎస్పీ శివం, ఉపాధ్యాయ, ఐపీఎస్ డీఎస్పీలు రఘు చందర్, ఉమామహేశ్వరరావు, రవీంద్ర కుమార్, ఎస్బీ ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సీఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**రాయికల్ మండలంలో..**

రాయికల్ : రాయికల్ మండల జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాయికల్ పట్టణంలో గల రాజకీయ అధికారులతో హోలీ ఆడారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సైతం ప్రెస్ క్లబ్ హోలీ వేడుకలలో పాల్గొని రంగుల హరివిల్లు ప్రసరిఇల్లే జ్యోతిని వెలిగించారు.



అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవి మాట్లాడుతూ హోలీ పండుగను సాంప్రదాయబద్ధమైన పర్యావరణాన్ని రక్షించే రంగులతో జరుపుకోవడం సంతృప్తినిచ్చిందని, ప్రతి ఒక్కరు ఇలాంటి వేడుకలను రంగులతోనే జరుపుకోవాలని అందరూ స్నేహ వాతావరణంతో కలిసి మెలిసి ఈ పండగ గొప్ప ఉల్లాసాన్ని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, నిజానిర్ధారణ కమిటీ సభ్యులు వేణు, నాగమల్ల శ్రీకర్, సింగిడి శంకరయ్య, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్ నాగిరెడ్డి రఘుపతి, సంయుక్త కార్యదర్శి గంగాధర్ సురేష్, సింగని శ్యామ్ సుందర్, ఏనుగంటి రవి, సభ్యులు ఇమ్మడి విజయ్ కుమార్, గంట్యాల ప్రవీణ్, మాణిక్య గంగాధర్, ఎనుగంటి రాజు, రమాపతి రావు, కిరణ్ రావు, కిరణ్ రావు, తుంపేట రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



**'జై శ్రీ రాం' నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**

**భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ**

**పాతర్లపల్లి ఆధ్వర్యంలో మహానధాన కార్యక్రమం**

**స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**ఆలయ కమిటీ చైర్మన్ ఇనుగాల మహేందర్**

జమ్మికుంట, మార్చి25( ప్రజా జ్యోతి): అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కనులారా తిలకించేందుకు వేలాది భక్తులు తరలివచ్చారు... కమలపూర్ మండలంలోని మర్రిపల్లి గ్రామ శివారులోని గుట్ట పైన కొన్ని వందల సంవత్సరాల క్రితం స్వయంభుగా వెలిసిన శ్రీ సీతారాముల కళ్యాణం సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా శోభిల్లుతు ఉండగా ఆలయ అర్చకులు రంగనాథ చార్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోశ్చరణలు, భక్తుల 'జై శ్రీ రాం' నామస్మరణతో స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది.. స్వామివారి కళ్యాణోత్సవ వేళ భక్త జనమంతా శ్రీ సీతారాముల కళ్యాణం ఘట్టాన్ని కనులారా తిలకించారు.. దివ్య ముహూర్త సమయమైన దేవతామూర్తుల శిరస్సు పై జీలకర్ర బెల్లం పెట్టారు. మంగళ సూత్ర ధారణను పండితులు రమణీయంగా సాగించారు. తలంబ్రాల ఘట్టాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు.. కళ్యాణ మహోత్సవ సమయానికి హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరై స్వామి వారికి పూల మాల వేసి తలంబ్రాలు సీతారాముల పాదాల చెంత పోసి దర్శించుకున్నారు.. అనంతరం మాజీ సర్పంచ్ చందుపట్ల రజిత –సరోత్తం రెడ్డి,అలయకమిటి సభ్యులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని శాలువతో సత్కరించారు.. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి గ్రామం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇనుగాల మహేందర్, మాజీ సర్పంచ్ చందుపట్ల రజిత –సరోత్తం రెడ్డి,ఆలయ కమిటీ డైరెక్టర్లు మాదాడి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల లింగమూర్తి, స్వామి, రాజు, శీను, లక్ష్మణ్, కృష్ణారెడ్డి, జగదీశ్వర్, ఓదెలు, రాజు, ప్రసాద్, వేలాది భక్తులు పాల్గొన్నారు..



## ఘనంగా హోలీ పండుగ వేడుకలు

ముస్తాబాద్ మార్చి 25(ప్రజాజ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అంగరంగ వైభవంగా హోలీ పండుగ జరుపుకున్నారు.ముస్తాబాద్ మండల కేంద్రంలోని యువకులు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ,చిన్న పెద్ద అనే వయసు తేడా లేకుండా హోలీ వేడుకలు జరుపుకున్నారు. పార్టీలకతీతంగా మానవులమంతా ఒకటే అనే నినాదంతో రంగులు చల్లుకుంటూ ప్రతి ఒక్కరి జీవితంలో రంగుల వర్ణాలలాగే జీవితం సుఖశాంతులతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ కేంద్ర యువకులు మరియు పలు పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇంట్లో హోలీ వేడుకలు

**వేడుకల్లో పోలీసులు, టీచర్లు, పెన్షనర్లు, పాత్రికేయులు**

జగిత్యాల టౌన్, మార్చి 25 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా కేంద్రంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఇంట్లో సోమవారం హోలీ సంబరాలు జరువుకున్నారు. కాంగ్రెస్ నాయకులు, టీచర్లు, యువకులు , కుల సంఘాల నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనకు హోలీ సందర్భంగా రంగులు పూశారు. కచ్చు హరీష్, టీవీ సూర్యం, దయాల శంకర్, గౌతమ్ రెడ్డి, గోపు రాజేష్, టీచర్ యూనియన్ నాయకులు ఓడినాల రాజశేఖర్, అశోక్ రావు, డాక్టర్ శశికాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీకి రంగులు చల్లి హోలీ పండుగను జరుపుతున్నారు. పీఆర్టియూ నాయకుల ఆధ్వర్యంలో హోలీ వేడుకలు జరుపుకున్నారు. అమర్నాథ్ రెడ్డి, ఆనందరావు లు ఇతర



టీచర్లు పాల్గొన్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒకరిపై ఒకరు రంగులు చల్లి హోలీ వేడుకలు జరుపుకున్నారు. పట్టణంలో ప్రజలు, యువకులు, మహిళలు సోమవారం హోలీ పండుగను పురస్కరించుకుని విధుల్లో తిరుగుతూ ఫ్రెండ్స్ రంగులు చల్లుకుని సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డిలు మాట్లాడుతూ హోలీ పండుగ తెలంగాణ సంస్కృతికి చిహ్నామన్నారు. అనంతరం సహజ రంగులతో ప్రతి హోలీ పండుగ జరుపుకుంటూ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, అసోసియేట్ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, వెలుముల ప్రకాష్ రావు, ఆశోక్ రావు, పాత్రికేయులు రాజ్ కుమార్, రాజలింగం, సతీష్, వంగల అమర్, కరుణ,మాదేశి శిరీషా, విజయ లక్ష్మి , హనుమల్ల లావణ్య,బొడ్డు వనిత, తాటిపర్తి అక్షారెడ్డి నాయకులు కొండాపూర్ యాకూబ్ హుస్సేన్, తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.